



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 24 ఆగస్టు 2025 - పేజీలు 8


## అయ్యా.. యూరియా కథనానికి
# కలెక్టర్ స్పందన

- విజులెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో తనిఖీలు
- పల్నాడు జిల్లా కలెక్టర్ సైతం యూరియాపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన వైనం

**నేటి దినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :** నేటి దినపత్రిక సూర్యలో శనివారం "అయ్యా.. యూరియా..! అనే కథనం ప్రచురితమవ్వగా విశేష స్పందన లభించింది. విజులెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సైతం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సైతం యూరియా పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నల్ల బజారుకు యూరియా తరలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

# మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తా

- కాలువల్లో మురుగు కదలకపోతే ఎలా ?
- పండుగల సమయంలోనూ పని చేయరా ?
- మున్సిపల్ అధికారులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
"కాలువల్లో మురుగు కదలడం లేదు. ఎక్కడికక్కడ అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తోంది. వర్షాకాలంలో ఇలా ఉంటే వ్యాధులు రాకుండా ఉంటాయా ? పండుగల సమయం కూడా పట్టించుకోరా ? ఇకపై మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తాం" అని శానిటేషన్ సిబ్బందిపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక చౌత్రా సెంటర్ లో మురుగు కాలువలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. కాలువల్లో మురుగు నీరు నిల్వలు ఉండటం, చెత్తచెదారం పేరుకుపోవడం గమనించి **మిగతా 3వ పేజీలో**






**సూర్య ఘర్, టూరిజం అమలులో ఉన్న**
# సమస్యలు పరిష్కరిస్తాం

- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- లబ్ధిదారులకు త్వరితగతిన లబ్ధి చేకూరేలా చర్యలు
- గుంటూరు కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
పీ.ఎం.జె.వి.కె. సూర్య ఘర్ పథకం, టూరిజం అభివృద్ధి అమలులో ఉత్పన్నమవుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించి లబ్దిదారులకు త్వరితగతిన లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలో పీ.ఎం.జె.వి.కె., సూర్య ఘర్ పథకాల అమలు, టూరిజం అభివృద్ధిపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకాల అమలు , పథకాల అమలులో ఉత్పన్నమవుతున్న సమస్యలకు సంబంధించి చేపట్టవలసిన పరిష్కారాలు మరియు జిల్లాలో టూరిజం అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. సమీక్షా సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా వారితో మాట్లాడుతూ పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకాలకు భారత ప్రధాని మోదీ గారి ఆలోచన నుంచి పుట్టినవన్నారు. ఈ పథకాలు ఎలా అభివృద్ధి చేయాలి, అమలు చేయాలి, అడ్డంకులను ఎలా అధిగమించాలి అనే అంశాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. పీఎంజేవికే పథకం మైనారిటీలకు సంబంధించినది, దీనికి సంబంధించిన అంశంపై గతంలోనూ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేయని పనులను చేశామని చెప్పి సర్టిఫికెట్లు తీసుకొచ్చారన్నారు. తదుపరి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడిట్లో బయటపడ్డప్పుడు తీసుకున్న సొమ్మును వెనక్కి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలనుకుంటే 25 శాతం మైనారిటీలు ఉన్న ప్రాంతాల్లోనే సాధ్యమవుతుందని, గుంటూరు తూర్పు ప్రాంతంలో పలు ప్రాంతాలు ఈ పథకానికి సెలెక్ట్ అయ్యాయన్నారు. పథకంలో ఏడు ఎకరాల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు, జిజిహెచ్ విస్తరణ కోసం బొంగరాల బీడు **మిగతా 3వ పేజీలో**


యోహాను


గిరిబాబు

**చినలింగాయపాలెం సర్పంచ్, పెద్దివారిపాలెం ఉపసర్పంచ్**
# ఆత్మహత్య

- ఇరుకుటుంబాల వారిని పరామర్శించిన శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు
- ఇరువురి మృతిపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా?
- నిశ్శబ్దంగా చినలింగాయపాలెం, పెద్దివారిపాలె గ్రామాలు

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** కాకుమాను మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చినలింగాయపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గురిందపల్లి యోహాను(44), పెద్దివారిపాలెం ఉప సర్పంచ్ చుండూరు గిరిబాబు(46) వేర్వేరు కారణాలతో ఆత్మహత్యకు పాల్పడి ఘనట జిల్లా వ్యాప్తం సంచలనం రేపింది. ఈనెల 21వ తేదీన వీరు పురుగుల మందు తాగారు. ఇది గమనించిన వారి వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్యం చేయించినా ఫలితం లేదు. శుక్రవారం రాత్రి ఇద్దరూ మృతిచెందారు. సర్పంచ్ గురిందపల్లి యోహానుది చినలింగాయపాలెం గ్రామం కాగా ఉప సర్పంచ్ చుండూరు గిరిబాబు ది చినలింగాయపాళెం పంచాయతీ పరిదిలో బాగమైన పెద్దివారిపాలెం. అందరితో కలివిడిగా ఉండే సర్పంచ్ ఉప సర్పంచ్లు ఒకేరోజు మృతి చెందడం పట్ల చినలింగాయపాళెం పంచాయితిపరిధి లో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడినది. సర్పంచ్ యెహోనుకు భార్య ఇరువురు పిల్లలు ఉన్నారు అలాగే ఉప సర్పంచ్ గిరిబాబుకు భార్య ఇరువురు పిల్లలు ఉన్నారు శనివారం ఇరువురి అంతిమయాత్ర జన సందోహం మధ్య వారి వారి గ్రామాలలో జరిగింది. యిరు కుటుంబాల వారిని స్థానిక శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు పరామర్శించి ఇరు **మిగతా 3వ పేజీలో**



# భారతదేశాన్ని అంతరిక్ష శక్తిగా ముందుకు తీసుకెళ్లాలి




ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

భారతదేశం తన రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నేషనల్ స్పేస్ డే 2025 ఆగస్టు 23, 2025న ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ఉదయం ఒక ఉత్సాహవంతమైన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శంకర భారతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఉదయం పాఠశాల ప్రాంగణం నుండి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది విద్యార్థులు పాల్గొన్నారు. వారు చంద్రయాన్-3 విజయం, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఘనతలను కొనియాడే ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. పురాతన జ్ఞానం నుండి అనంత సాధ్యతల వరకు" అనే ఈ సంవత్సర జాతీయ అంతరిక్ష దినోత్సవ థీమ్‌ను హైలైట్ చేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం నరసరావుపేటలోని ఒక స్థానిక సభా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో భారతదేశ అంతరిక్ష రంగంలో విజయాలను, ముఖ్యంగా చంద్రయాన్-3 మిషన్‌ను కొనియాడారు. "ఆగస్టు 23, 2023న చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ సాధించడం ద్వారా భారతదేశం చరిత్ర సృష్టించింది. ఈ విజయం మన శాస్త్రవేత్తల కృషి, దేశ సంకల్పానికి నిదర్శనం," అని ఆయన అన్నారు. "ఈ రోజు మనం జరుపుకుంటున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం కేవలం చంద్రయాన్-3 విజయాన్ని గుర్తు చేసుకోవడమే కాదు, మన యువతను అంతరిక్ష పరిశోధన, శాస్త్రీయ ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడం కూడా అని అన్నారు. . ఆర్యభట్ట నుండి గగన్‌యాన్ వరకు మన దేశం సాధించిన పురోగతి అసాధారణమైనది. యువ విద్యార్థులు, ఈ జర్నీలో భాగమై, భవిష్యత్తులో భారతదేశాన్ని అంతరిక్ష శక్తిగా మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలి," అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఆయన ఇస్రో యొక్క గగన్‌యాన్ మిషన్ గురించి కూడా ప్రస్తావించారు, ఇది భారతదేశం త్వరలో మానవ సహిత అంతరిక్ష యాత్రను సాధించబోతున్న తొలి మిషన్ అని గుర్తు చేశారు. "గగన్‌యాన్ మిషన్ మన దేశాన్ని అంతరిక్షంలో మానవ ఉనికిని స్థాపించే దిశగా ఒక మైలురాయి. ఇది మీ లాంటి యువ మనస్సులకు ప్రేరణ కావాలి," అని ఆయన అన్నారు. ఈ ర్యాలీ మరియు కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ ఆసక్తిని, జాతీయ గర్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. జాతీయ అంతరిక్ష దినోత్సవం 2025 థీమ్‌ను ప్రతిబింబిస్తూ, ఈ కార్యక్రమం భారతదేశం యొక్క పురాతన శాస్త్రీయ జ్ఞానం నుండి ఆధునిక అంతరిక్ష ఆవిష్కరణల వం-కు ప్రయాణాన్ని ఉత్సవపరిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన ప్రసంగంలో విద్యార్థులను శాస్త్రం, సాంకేతికత, ఇంజనీరింగ్, గణితం రంగాలలో వృత్తిని ఎంచుకోవాలని ప్రోత్సహించారు. "మీరు ఈ రోజు చూస్తున్న అంతరిక్ష కలలు రేపటి వాస్తవాలు. మీరే భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు," అని ఆయన అన్నారు.

# అటవీ అధికారులపై ఎమ్మెల్యే దాడికి హేయం



**తెనాలి, మేజర్ న్యూస్ :**

అటవీ శాఖ అధికారులపై నంద్యాలలో దాడి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దారా రామకృష్ణ డిమాండ్ చేశారు. పట్టణంలోని ముత్యంశెట్టిపాలెంలో అంబేద్కర్ వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన నిర్వహించారు. ప్రజాప్రతినిధులు అధికారం ఉందని అధికారులపై దాడులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఆ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దుగ్గిరాలలో ర్యాలీ





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా దుగ్గిరాలలో శనివారం నాయకులు అధికారులు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా పోలీస్ స్టేషన్ మీదుగా శివాలయం సెంటర్ కుచేరుకుని మానవహారం నిర్వహించారు. అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచ్ బి. ఖుషి భాయ్, గూడూరు వెంకటరావు, వల్లూరి నరసింహారావు,, కే. జోగేంద్ర ప్రసాద్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎంపీ డి ఓ నెహ్రూ ,పి హెచ్సి వైద్యులు సి. ఇందిరా, కార్యాలయం ఏ ఓ చంద్రమోహన్, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, హెల్త్ ఎడ్యుకేటర్ వంకదార సుబ్బారావు ,పంచాయతీ కార్యదర్శి కే వివేకానంద , సచివాలయ సిబ్బంది ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫణిదంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఫణిదం గ్రామం నందు మాన్సూన్ హైజీన్ అనగా మారుతున్న వర్షాకాలం ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధులు, వాటి నివారణ గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పరిసరాల పరిశుభ్రత,దోమల నిల్వలు, వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ ర్యాలీ నందు గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో,పంచాయితీ కార్యదర్శి షేక్ రెహమాన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, మెడికల్ సిబ్బంది, జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ విద్యార్థినులు విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలి

**– ఎస్ ఈ పత్తిపాటి విజయ్ కుమార్**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

విద్యుత్ శాఖ ఎస్ ఈ డాక్టర్ పి. విజయ కుమార్ మాచర్ల డివిజన్ పరిధిలోని విద్యుత్తు అధికారులతో కొండమోడు విద్యుత్తు రెవెన్యూ కార్యాలయము నందు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించాలనికోరారు. వ్యవసాయ వినియోగదారులకు త్వరితగతిన విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్తు బిల్లుల వసూళ్లలో అలసత్వం వహించిన సిబ్బందిని వివరణ కోరి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూరు శాతం వసూళ్లు సాధించాలని అధికారులను ఆదేశించారు. మొండి బకాయలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకంతో గృహ వినియోగదారులకు విద్యుత్ శాఖ సిబ్బంది ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు పనితీరును మెరుగుపరుచుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. గడువు పొడిగించి నందున 50% అదనపులోడు సబ్సిడీ స్కీమును గృహ విద్యుత్తు వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. 24 గంటల విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నందున ఎటువంటి విద్యుత్తు సరఫరాలో అంతరాయాలను సహించేది లేదని తెలిపారు. పిడుగురాళ్ల పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తిన ఎడల ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబరు 6281702413 కు ఫోన్ చేసి తగిన విద్యుత్ శాఖ సేవలు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి నాగ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సైదారావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ర్యాలీ నిర్వహించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆగస్టు 23న స్పేస్ డేను పురస్కరించుకొని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐ ఎస్ ఆర్ ఓ ) సాధించిన విశిష్ట విజయాలను స్మరించుకుంటూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నరసరావుపేట ఎన్ సి సి క్యాడెట్స్ పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు చంద్రయాన్-3 ద్వారా భారతదేశం చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకోవడం ప్రపంచ అంతరిక్ష చరిత్రలో ఒక గర్వకారణమని గుర్తుచేస్తూ విద్యార్థుల్లో జాతీయ గర్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ర్యాలీకి ఐడిపిఎస్ పాఠశాల ఛైర్మన్ డా. నాగోతు ప్రకాష్‌రావు మరియు డైరెక్టర్ నాగోతు సబితా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు వీరితో పాటు ఎన్ సి సి కేర్ టేకర్ యం. భూపతి, హవల్దార్ రాందేవా మరియు హవల్దార్ కృష్ణ కుమార్ పాల్గొని ఎన్ సి సి యొక్క ప్రాధాన్యత, క్రమశిక్షణ మరియు దేశసేవ పట్ల విద్యార్థుల్లో ఉన్న నిబద్ధతపై దృష్టి సారించి వారిని అభినందించారు ర్యాలీ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్-3 భారత గర్వం జై జవాన్, జై విజ్ఞాన్ వంటి నినాదాలతో నరసరావుపేట వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. పట్టణ ప్రజలు కూడా ఈ ర్యాలీని ఆసక్తిగా వీక్షించి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా. నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయంతో భారతదేశం అంతరిక్ష పరిశోధనలో ప్రపంచానికి మార్గదర్శకుడిగా నిలిచింది. ఈ విజయాన్ని స్మరించుకోవడం ద్వారా విద్యార్థులు శాస్త్రసాంకేతిక రంగంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతారు" అని అన్నారు. ఐడిపిఎస్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా జాతీయ స్థాయి సంఘటనలను అర్థం చేసుకొని సమాజానికి స్ఫూర్తి కలిగించేలా ముందుకు సాగుతున్నారు. ఈ రకమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం నాయకత్వం మరియు క్రమశిక్షణ పెంపొందించడానికి సహాయ పడతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 23 ఆంధ్ర బెటాలియన్ చీరాల వారి ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా సహకరించారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధం

- చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధమని, చేతులు శుభ్రంగా ఉంచుకుంటే చాలా వ్యాధులు దరిచేరవని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా మూడో వారం స్వచ్ఛత మీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల స్వచ్ఛ సంకల్పమని తెలిపారు. ఇది కేవలం ఒక నినాదం కాదని, మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలతో స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిత కోసం.. బంగారు బాట కోసం అని స్పష్టం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నా, ఆనందంగా ఆడుకోవాలన్నా ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమని తెలిపారు. ప్రతి రోజూ వేడి చేసిన నీటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమలు దండయాత్ర చేస్తుంటాయని, దోమల నియంత్రణకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా, "శుభ్రతే స్వచ్ఛతే దేవత" అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు చిష్టి, శంకూరి శ్రీను, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎంహెచ్ వో రామారావు, షఫీక్, ప్రసాద్, ఎంఈవో ఖుద్దూస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ, చిన్న బుజ్జి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు విడుదల : హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** 2014 -19 ఉపాధి హామీ పథకం బిల్లులు 176 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంపై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. 2014-19 లో నియోజకవర్గంలోని గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను చేసిన స్థానిక నాయకులు, సర్పంచ్ లు,ఉపాధి హామీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు, 6000 అంగన్వాడి బిల్డింగ్‌ల నిర్మాణం, 2000 పంచాయతీల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నాడు చేపట్టడం జరిగిందన్నారు.తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్ష తో అభివృద్ధి పనులు చేసిన వారికి అప్పట్లో బిల్లులు చెల్లించకపోవడంతో, కోర్టు ద్వారా 2600 కోట్లు తెప్పించి ఇవ్వడం జరిగిందన్నారు. మరో 400 కోట్లు పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి షరతులు లేకుండా ఈ ప్రభుత్వం 176 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గం లో 128 పనులకు గాను 76, 75000 రూపాయలను కూటమి ప్రభుత్వం విడుదుల చేసిందని మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాడు అభివృద్ధి పనులు చేసిన వారి ఖాతాల్లో నేరుగా ఈ నిధులు జమ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇంకా రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# జాబ్ మేళా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో ఇండియా స్కిల్ కాంపిటేషన్- 2025 నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శనివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది, ఈ గొప్ప సదవకాశాన్ని పల్నాడు జిల్లాలో ఉన్న యువతి యువకులందరూ , కార్యాలయంలో పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరచవలసిందిగా తెలియజేశారు ఈ పోటీ ద్వారా యువత తమ ప్రతిభను ప్రదర్శించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు . కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ మురళి , పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు, డిఆర్‌డిపి పిడి జిల్లా అధికారులు పాల్గొన్నారు



వీటికి సంబంధించిన పూర్తి వివరాలు
మొత్తం 63 ట్రేడ్స్ / నైపుణ్య విభాగాలు నమోదు చివరి తేదీ: 30-09-2025
1. 2001 జనవరి 1 తరువాత జన్మించినవారు - 13 ట్రేడ్స్ లో పాల్గొనవచ్చు.
2. 2004 జనవరి 1 తరువాత జన్మించినవారు - 50 ట్రేడ్స్ లో పాల్గొనవచ్చు.

**ప్రధాన నైపుణ్య విభాగాలు**
డిజిటల్ కన్‌స్ట్రక్షన్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్
ఇండస్ట్రియల్ డిజైన్, రోబోటిక్స్, ఏ ఎల్ %d% ఎల్ ఓ
గ్రాఫిక్ డిజైన్, జ్యువెలరీ, విజువల్ మెర్చండైజింగ్
ఆటోబాడీ రిపేర్, కార్ పెయింటింగ్, హెవీ వెహికల్ టెక్నాలజీ
బేకరీ, బ్యూటీ థెరపీ, రెస్టారెంట్ సర్వీస్, రిటైల్ సేల్స్
సిఎంసి మిల్లింగ్, వెల్డింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, రిన్యూవబుల్ ఎనర్జీ ఇంకా అనేకం.
పోటీ స్థాయిలు
జిల్లా / జోన్ ? రాష్ట్ర స్థాయి ? ప్రాంతీయ / ప్రీ నేషనల్ ? జాతీయ ? అంతర్జాతీయ స్థాయి
నమోదు లింకులు:
https://naipunyam.ap.gov.in/world-skill-registration
https://www.skillindiadigital.gov.in
మరిన్ని వివరాలకు: 99888 53335 నెంబర్ నా సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

## చినలింగాయపాలెం సర్పంచ్, పెద్దివారిపాలెం ఉపసర్పంచ్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాల వారిని ఓదార్చడం జరిగినది శాసనసభ్యులు రామాంజనేయులు వెంట స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు ఇరు కుటుంబాలు శోకసముద్రంలో మునిగి ఉండటం వల్ల ఓదార్చడం ఎవరివల్లా కాలేదు సర్పంచ్ ఉప సర్పంచ్ మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఆరాదీసినట్లు తెలిసినదని చెప్పారు.

### సర్పంచ్ మృతిపై కేసు నమోదు

సర్పంచ్ యోహాను 8 ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసారని, అందులో 5 లక్షల రూపాయలు నష్టాలు వచ్చాయని, ఈ సంవత్సరం అకాల వర్షాల వలన వేసిన పంటలు కూడా పోయాయని చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక పురుగు మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడ్డారని మృతుని భార్య మార్తమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాకుమాను ఎస్ఐ ఏక్ నాథ్ తెలిపారు.

## సూర్య ఘర్, టూరిజం అమలులో ఉన్న సమస్యలు పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హాస్పిటల్ ల్యాండ్ వినియోగం, ఆటో నగర్ కార్మికుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్ ప్రధాన ప్రాజెక్టులకు ప్రతిపాదించబడ్డాయన్నారు. మనకు అందుబాటులో ఉన్నటువంటి ఏడు ఎకరాల ప్రాంతంలో మైనార్టీ స్కూల్స్ ఏర్పాటుకు, బొంగరాల బీడు లోని సుమారు 6 ఎకరాలలో హాస్పిటల్ నిర్మాణంలో ఔట్ పేషెంట్ బ్లాక్, ఓపి, దయాగ్నస్టిక్ వార్డులు నిర్మించాలని, ఆటోనగర్‌లో ఒక ఎకరంలో ఆటో నగర్ కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు, అలాగే అంజుమన్ మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ పథకాలకు సంబంధించి డీపీఆర్ లు ఫేజ్ వైజ్ గా సిద్ధం చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే సూర్య ఘర్ పథకం క్రింద గుంటూరు పార్లమెంటు పరిధిలో లక్ష 16 వేలమంది సూర్య ఘర్ పథకం క్రింద రిజిస్టర్ అయ్యారన్నారు. అయితే అందులో 3600 మందికి మాత్రమే ఇంప్లిమెంటేషన్ జరిగిందన్నారు. బ్యాంకు లోన్లు, పోర్టల్‌లో ఉన్న ఇబ్బందులు, అధికారులు లబ్ధిదారుల మధ్య సమన్వయ లోపాలు తదితర అంశాల వల్ల కొంత ఆలస్యం జరుగుతున్నదన్నారు. సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరించి ఈ పథకాన్ని అందరికీ అందుబాటులో తీసుకెళ్లా ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాలో టూరిజం అభివృద్ధిపై చేపట్టవలసిన చర్యల గురించి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ మానస సరోవరం, పేరేచర్ల వద్ద వున్న నందనవనం,ఉండవల్లి గుహలు, ఉప్పలపాడు విదేశీ పక్షుల కేంద్రం అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు మంజూరు కోరడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్ ఎస్ కే. ఖాజావలి , సిపిఓ శేషశ్రీ, జిల్లా టూరిజం శ్రీరమ్య, డిఫ్ ఓ హిమ శైలజ , ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి, విద్యుత్, మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తా

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే సంబంధిత అధికారులను పిలిపించారు. వార్డులవారీ శానిటేషన్ సిబ్బందిని కేటాయించినప్పటికీ పారిశుధ్యం అధ్వానంగా ఎందుకు ఉందంటూ ప్రశ్నించారు. ఒక వైపు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజన్ తో ముందుకు వెళుతుంటే గుంటూరు వంటి నగరంలో పారిశుధ్యం ఇలాగేనా ఉండేదంటూ నిలదీశారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడతారని, పారిశుధ్య నిర్వహణపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. వినాయకచవితి, ఇతర పండుగలు వస్తున్నాయని, ఈ సమయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమన్నారు. ఇకపై మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తానని తెలిపారు. మునిసిపల్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు.

## అక్టోబర్ 19న మెగా లోక్ అదాలత్

**వినుకొండ మేజర్ న్యూస్:** అక్టోబర్ 19న మెగాలోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు స్థానిక న్యాయమూర్తి తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారి వార్షిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, వినుకొండ వారు సెప్టెంబర్ 13న న రెండవ శనివారము నాడు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లుగా వినుకొండ మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్ )కోర్టు న్యాయమూర్తి ఆర్. ఆశ్రీవాదం పాల్ తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు అన్ని రకాల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ కేసులు, మనోవర్తి కేసులు, కుటుంబ వివాద కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు మరియు ముందస్తు రాజీ చేసుకోదలచిన కేసులను ఇరుపక్షాల మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరించనున్నట్లు తెలియజేసినారు.

# సమ్మె విరమణ షూటింగ్‌లకు వెళ్ళండి

**– మా – ఏపి సినీ కార్మికులకు దిలీప్ రాజా పిలుపు**



**తెనాలి, మేజర్ న్యూస్ :**
గత 18 రోజులుగా కొనసాగిన సినీకార్మికుల సమ్మె విరమణ నేపధ్యంలో మా–ఏపి లో సభ్యత్వంగల సాంకేతిక నిపుణులు సత్వరమే షూటింగులకు హాజరుకావలసిందిగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్( మా–ఏపి) వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తెనాలిలోని మా–ఏపి కార్యాలయంలో శనివారం జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ సినీకార్మికులు డిమాండ్ చేసిన 30 శాతం వేతనాల పెసమ్మె విరమణ షూటింగ్‌లకు వెళ్ళండిపును అంచెలంచెలుగా 22.5 శాతం వం–కు పెంచడానికి అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. ఇకపై రూ. 2 వేలు లోపు వేతనం తీసుకునే 13 విభాగాల కార్మికులకు మొదటి సంవత్సరం 15 శాతం, రెండో సంవత్సరం 2.5 శాతం, మూడో సంవత్సరం 5 శాతం వేతనాలను చెల్లిస్తారని ఆయన వివరణ ఇచ్చారు. రూ. 2 వేల నుండి రూ. 5 వేలు లోపు వేతనాలు తీసుకుంటున్న సినీకార్మికులకు తొలి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చెల్లించేలా తెలంగాణ కార్మిక శాఖ ద్వారా అంగీకారం కుదిరిందని దిలీప్ రాజా పేర్కొన్నారు. రోజుకు రూ. 5 వేలు దినసరి వేతనం మించిన కార్మికులకు ఎలాంటి పెంపులేదన్నారు. అయితే ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు షూటింగ్ జరగడానికి అంగీకరించడం శుభ పరిణామం అన్నారు. చిన్న సినిమాలకు వేతనాల పెంపు వర్తించదని ఆయన తెలియచేశారు. 25వ తేదీ నుండి అందరి షూటింగ్‌లు యధావిధిగా జరిగేలా మా–ఏపిలోని సినీ కార్మికులు సహకరించాలని ఆయన కోరారు. కాగా ఆదివారం పనిచేసినందుకు డబల్ కాల్షీట్ కాకుండా ఒకటిన్నర కాల్ షీట్ వేతనం చెల్లించడానికి అంగీకారం కుదిరిందని ఆయన చెప్పారు. సమ్మె విరమణకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖకు,యూనియన్ నాయకులకు, ఫెడరేషన్ నాయకులకు, నిర్మాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నరసరావుపేటలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నరసరావు పేట మేజర్ న్యూస్ :**
నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని నందమూరి బసవతారకం మరియు నల్లపాటి వెంకటా చౌదరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డిగ్రీ కళాశాలలో 160 మంది విద్యార్థులు చదువుతున్నారని, 2004 నుంచి మౌలిక సదుపాయాల కొరత వల్ల విద్యార్థులు మరియు సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదనంగా కళాశాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని, ఈ విషయమై ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తమకు సూచించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా కళాశాల పరిసరాలను శుభ్రపరచడంతో పాటు, విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

# వినాయక మండపాలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**– వెస్ట్ డి.ఎస్.పి కే అరవింద్**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు ఆన్లైన్లో అనుమతులు తీసుకోవాలని వెస్ట్ డి.ఎస్.పి కె.అరవింద్ గణేష్ ఉత్సవ కమీటి సభ్యులకు తెలిపారు. మండపాలు ఏర్పాటు అనుమతులు మంజూరు తీసుకొనేందుకు పోలీస్ శాఖ సింగల్ విండో విదానాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చినందని తెలిపారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి శ్రద్దలతో విజయవంతంగా నిర్వహించేందుకు అరండల్ పేట, నగరంపాలెం, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల పరిదిలో గల అన్ని గణేష్ ఉత్సవ కమీటిలకు, భక్తులకు ముఖ్య సూచనలు చేశారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకొనే వారు ముందుగా కమిటిని ఏర్పాటు చేసుకొని భాధ్యత తీసుకోవాలని, పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేసేవారు సంబదిత మున్సిపల్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని, వ్యక్తిగత స్థలాలలో విగ్రహాలు పెట్టేవారు యజమాని అనుమతి తీసుకోవాలని, మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు, ట్రాఫిక్‌కి ఎటువంటి ఆటంకం కలిగించరాదని తెలిపారు. మైకులు, సౌండ్ బాక్స్‌లకు డీఎస్పీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీజే లకు అనుమతి లేదని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోనాలన్నారు. క్యూఆర్ కోడ్లను లామినేషన్ చేసి పెట్టాలని, హుండీలు , విలువైన వస్తువులు వుంచినట్లు అయితే పూర్తి భాధ్యత కమిటిదేన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోనాలన్నారు. ఇతర మతాల వారికీ, ప్రార్ధనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, విబేదాలు రాకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాల సూచించారు. సాంస్కృతిక కార్యకమాలు పేరుతో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, ఇతర అనుచిత కార్యక్రమాలు జరపరాదని, పోలీసు వారి ఆదేశాలను ఉల్లంగించి యెడల చట్టపరమైన చర్యలు తీసుకోనబడతాయన్నారు. ఎవరిని బలవంతంగా చందాలు అడగరాదని, బలవంతపు వసూళ్ళపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకొంటామని, భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైనులు, బారికేడ్లు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనాలని నిమజ్జన ఊరేగింపుల సమయంలో మద్యం సేవించడం, శాంతి భద్రతలకు భంగం కలిగించడం అనుమతించబడదని, నిబందనలు ఉల్లంగించిన వారిపై కటిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి.కె అరవింద్ హెచ్చరించారు.

ఊరేగింపు తేదీలు, కార్యక్రమ వివరాలు ముందుగానే పోలీస్ వారికీ తెలియజేయాలని, వాహన డ్రైవర్ల ఆదార్ కాపీలు, వివరాలు ఇవ్వాలన్నారు. మండపాల ఏర్పాటు వివరాలు, నిబంధనలు పాటిస్తున్న అప్లికేషన్ ఫారంని సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమర్పిచాలని డి.ఎస్.పి.కె అరవింద్ తెలిపారు.

# దుగ్గిరాల మండల గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల పరిధిలోని ఈ మని గ్రామంలో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 58 మెట్రిక్ టన్నుల యూరియా , డిఏపి 48. మెట్రిక్ టన్నులు సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్స్ వద్ద అందుబాటులో ఉన్నదని గుర్తించారు. దుగ్గిరాల మండలంలోని ఐదు వ్యవసాయ కోపరేటివ్ సొసైటీలకు 200. మెట్రిక్ టన్నులు రేపటి లాగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏపీ మార్కెట్ వద్ద ఎరువులు పుష్కలంగా ఉన్నాయని రైతులు సకాలంలో తీసుకుని వెళ్లవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కె .చంద్రశేఖర్ ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై . శివన్నారాయణ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధులు, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను దుగ్గిరాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ,మండల పరిషత్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ సర్పంచ్ ఖుషి భాయ్ ,జోగేంద్ర ప్రసాద్ ,ఎంపీడీవో ఏ. శ్రీనివాస రావు ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద సచివాలయ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లోపమే అవకతవకలకు కారణం

**– డ్వామా పీడీ వి శంకర్**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
జాతీయ ఉపాధి హామీ పనులలో జరిగిన అవకతవకలు లను గుర్తించడంలో అధికారుల పర్యవేక్షణ లోపం వలనే అవకతవకలు జరిగాయని, పనుల విషయం లో ఎవరు అలసత్వం వహించవద్దని డ్వామా పీడీ వి శంకర్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని పెదనందదిపాడు మండలం జాతీయ ఉపాధి హామీ సోషల్ ఆడిట్ కార్యక్రమినికి ముఖ్య అతిధిగా హాజరయిన వి శంకర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పనులు చక్కగా జరిగాయాని కొన్ని సాంకేతిక సమస్య ల వలన తప్పులు జరిగయాని ఆయన చెప్పారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ఏంజిఎన్ఆర్జిఎస్ లో ఎన్ని పనులు జరిగితే అంత ఉపయోగం ఉంటుందని అయన చెప్పారు. ఫిల్డ్ అసిస్టెంట్ లు పనికి వచ్చిన వారికి హాజరు వేయకపోయిన, సంతకాలు లేకపోయిన పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారుల మీద ఉన్నదని వారి లోపం వల్లనే ఇలా జరిగిందని అయన తెలియజేసారు. గ్రామాల వారీగా జరిగిన పనులు, వాటి నిర్వహణ ఖర్చు గురించి అయన తెలుసుకున్నారు. గ్రామాలలో జరిగిన అవకతవకలు 15 రోజులలోపు అవతవతకాల గురించి పూర్తి విచారణ చేయాలని, అటువంటి పనులకు పాల్పడిన వారి నుండి రీకవరీ చేయడం జరుగుతుందని అయన చెప్పారు. విధుల విషయం లో అవకతవకలకు పాల్పడితే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్యామల దేవి, జిల్లా విజిలెన్స్ అధికారి హనుమంతు రావు, అసిస్టెంట్ జిల్లా విజిలెన్స్ అధికారి సోమయాజులు, ఎంపీడీఓ లక్ష్మి దేవి, అంబుడ్స్ మాన్ కౌముది, ఏపీవో సాంబశివరావు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నుండి యువతరాన్ని కాపాడాలన్నదే లక్ష్యం

**– డ్రగ్స్ కేసులో పట్టుబడితే పది నుంచి 20 ఏళ్లు జైలు శిక్ష**
**– డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై జైల్లోనూ అవగాహన తరగతులు**
**– ఈగల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ నగేష్ బాబు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** యువతరాన్ని డ్రగ్స్ నుంచి కాపాడాలన్నదే తమ లక్ష్యం అని గుంటూరు ఈగల్ ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. మంగళగిరి నగరంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలపై మార్కండేయ పద్మశాలియ కళ్యాణ మండపం నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని ఇప్పటికే 8వేల అవగాహన శిబిరాలను నిర్వహించినట్లు చెప్పారు. సెంట్రల్ జైల్లోనూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్రగ్స్ వినియోగిస్తూ, సరఫరా చేస్తూ, పట్టుబడితే ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఫలితంగా పది నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్షపడే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో తరచూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన ఫలితంగా గతంతో పోల్చితే చాలావరకు డ్రగ్స్ వినియోగం తగ్గిందని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ నుండి యువతను కాపాడేందుకు ఈగల్ ఎన్ఫోర్స్మెంట్ బలంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి అనే లక్ష్యంలో భాగస్వాములు అవుతున్నట్లు చెప్పారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ పేరుతోను పలు కార్యక్రమాలను నిర్వహించి యువతరాన్ని కాపాడాలని ముందు కెళ్తున్నామని తెలిపారు. నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించి వారికున్న సందేహాలను నివృత్తి చేసినట్లు చెప్పారు. డ్రగ్స్‌కు సంబంధించి ఫిర్యాదులు చేసేందుకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉందని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఎస్సై శ్రీహరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం, విరమణ పై అవగాహన కార్యక్రమం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ– నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం, విరమణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హెడ్ మిస్ట్రెస్ మాధవి లత, పద్మజా రాణి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. మాధవి లత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్ట రిత్యా నేరమని తెలియ జేసారు. పద్మజా రాణి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు. బయట తెలియని వ్యక్తుల నుండి ఎలాంటి తినుబండారాలు తీసుకోవద్దని మత్తు పదార్థాలు చాక్లెట్స్ రూపంలో ఇస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఔట్రీచ్వర్కర్ నాగలక్ష్మి, జ్యోతి, ఈశ్వర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు నిర్వహిస్తున్న 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి, మూడ నమ్మకాలు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్



2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు, అనుమానాలు నిర్మూలించవచ్చునని చెప్పారు. పిఈ లు ప్రసన్న, విజయ కుమారి, లక్ష్మిబాయి, నాగూర్, శాంతి కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు 17వ డివిజన్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**– 17వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాసరావు**




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరంలోని 17వ డివిజన్లో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ ఆదేశాల మేరకు 17వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు, సచివాలయ సిబ్బంది మరియు పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. 53వ సచివాలయం నుండి గాంధీనగర్ లోని ప్రభుత్వ పాఠశాల వరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మీద ప్రజలలో అవగాహన కలిపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎట్ల అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందో, గుంటూరు నగరంలోని, తూర్పు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు నజీర్ ఆధ్వర్యంలో అదేవిధంగా సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ సిబ్బందికి, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈశ్వర్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**
స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో నరసరావు పేట ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరాన్ని కొనాక్ డయాగ్నస్టిక్స్, గుంటూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్, గుండె సంబంధిత సమస్యలు, మూల ఆరోగ్య పరీక్షలు వంటి విభిన్న వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది ప్రత్యేకంగా శిబిరానికి హాజరై పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధి పొందారు. ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ "ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం విద్యా, వృత్తి అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే తమ ప్రతిభను మరింతగా ప్రదర్శించగలరు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు విద్యార్థుల్లో ఆరోగ్య జాగృతిని పెంచడమే కాక, సమాజంలో సేవా భావనను నింపుతాయి" అని తెలిపారు. చైర్మన్ ఎస్.కె. మీరావలి మాట్లాడుతూ ఈశ్వర్ కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోంది. విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా అత్యంత ముఖ్యమైన అంశం. ఉచిత వైద్య శిబిరం ద్వారా విద్యార్థులు మరియు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు అందించడం మా సంస్థ సమాజపట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనం" అని అన్నారు. మ్యానేజింగ్ డైరెక్టర్ డా. ఎస్.కె. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ "ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించాలి. ఈశ్వర్ కళాశాల తరచుగా విద్యార్థుల శ్రేయస్సుకు తోడ్పడే కార్యక్రమాలను చేపడుతుంది. వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు మాత్రమే కాకుండా స్థానిక సమాజానికి కూడా మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. సెక్రటరీ & కారస్పాండెంట్ ఎస్.కె. కరీం మొహిద్దిన్ మాట్లాడుతూ "సమాజం ఎదగాలంటే విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణకూ ప్రాధాన్యత



ఇవ్వాలి. ఇలాంటి వైద్య శిబిరాలు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కలిగిస్తాయి. భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మా సంకల్పం" అని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె. నజీమా మాట్లాడుతూ "వైద్యం ప్రతి ఒక్కరి జీవితానికి అనుసంధానమై ఉంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని విద్యార్థులు తెలుసుకోవాలి. ఈ శిబిరం ద్వారా పరీక్షలతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన సూచనలు అందించబడటం చాలా ప్రయోజనకరం" అని అన్నారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది. కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని దీన్ని విజయవంతం చేశారు.

# నేడు సరస్వతి శిశుమందిర్ స్కూల్లో అష్టావధానం

సత్తెనపల్లి స్వామి వివేకానంద చైతన్య భారతి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు బ్రహ్మశ్రీ భరత్ శర్మ వారిచే 88వ అష్టావధానం కార్యక్రమం జరుగుతుందని సంస్థ గౌరవ అధ్యక్షులు కొల్లిపర కాశీ విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా బ్రహ్మశ్రీ పోలూరి వెంకట శివరామ ప్రసాదరావు, చే రెడ్డి మస్తాన్ రెడ్డి, మంత్రి రాజు శివరామయ్య, నారాయణ వెంకట రాం బాబు, కాసులనాటి నాగరాజ శర్మ, వెంకట కోటయ్య, మంచి కంటి వెంకటేశ్వరరావు, ఈదు మూడీ ఆంజనేయులు, నారాయణం బాలసుబ్రహ్మణ్యంలు పాల్గొని అష్టావధానాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధం

**– వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చూడాలి**
**– చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**– ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం**
**– స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్:**



సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధమని, చేతులు శుభ్రంగా ఉంచుకుంటే చాలా వ్యాధులు దరిచేరవని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా మూడో వారం స్వచ్ఛత మీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల స్వచ్ఛ సంకల్పమని తెలిపారు. ఇది కేవలం ఒక నినాదం కాదని, మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలతో స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిత కోసం.. బంగారు బాట కోసం అని స్పష్టం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నా, ఆనందంగా ఆడుకోవాలన్నా ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమని తెలిపారు. ప్రతి రోజూ వేడి చేసిన నీటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమలు దండయాత్ర చేస్తుంటాయని, దోమల నియంత్రణకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా, "శుభ్రతే స్వచ్ఛతే దేవత" అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు చిష్టి, శంకూరి శ్రీను, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎంహెచ్ వో రామారావు, షఫీజ్, ప్రసాద్, ఎంఈవో ఖుద్దూస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ, చిన్న బుజ్జి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు కోసం బుల్లా వినతి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
పద్మశ్రీ అవార్డు– 2026కు తన పేరును సిఫార్సు చేయాలని కోరుతూ స్థానిక ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు శనివారం తహశీల్దార్ కే దినేష్ రాఘవేంద్ర ను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బుల్లా మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు – 2026 కు గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 40 సంవత్సరాల నుంచి చర్మకారులు, డప్పు కళాకారులు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఎంతో సేవలు అందించడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించి తమ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ ఈనెల 13వ తేదీన టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయవాడ, బాపట్ల ఎంపీలు కేసినేని నాని, తేనేటి కృష్ణ ప్రసాదు లను కూడా వేర్వేరుగా కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయికి నెల రోజులు జైలు శిక్ష

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా నరసరావు పేట రెండవ పట్టణ సిఐ హైమారావు తన సిబ్బందితో కలిసి వాహనములు తనిఖీ చేయుచుండగా షేక్ హాసన్ బుడే తండ్రి బూరే సాహెబ్, 44 సం, కులం: ముస్లిం, జానపాడు గ్రామం, పిడుగురాళ్ల మండలం అను వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతుండగా అతనిని అదుపులోనికి తీసుకుని నరసరావుపేట స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు 1 ఏ జె సి జె ఇన్చార్జ్ కోర్ట్ నందు ముద్దాయి హాజరు పరచగా జడ్జి అయిన సలోమి అతనికి నెల రోజులు జైలు శిక్ష విధించారు. కావున వాహనములు నడిపేవారు మద్యం తాగి నడపవద్దని హెచ్చరించడమైనది మరియు తగిన డాక్యుమెంట్స్ దగ్గర ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించవలసినదిగా తెలపడం అయినది.



# టిట్కో గృహాలను లబ్ధిదారులకు త్వరగా అందించండి



**నరసరావు పేట మేజర్ న్యూస్ :**

నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబును కలిసి, టిట్కో గృహ సముదాయాలను త్వరగా లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే, ఇప్పర్ల, కొత్తపల్లి రహదారుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు స్పందిస్తూ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టిట్కో గృహాలను లబ్ధిదారులకు వీలైనంత త్వరగా అందించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుక



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :**

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆజాదీ పోరాట యోధుడు, ప్రజాహిత నిరతుడు ఆంధ్రకేసరి టంగుటూరి.ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలను శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రకాశం పంతులు 1872 సం.లో జన్మించి, స్వాతంత్ర్య సమరంలో తన అపూర్వ ధైర్యసాహసాలతో బ్రిటిష్ దౌర్జన్యాలకు ఎదురు నిలబడ్డారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ఆందోళనలో తుపాకుల ముందు ..దమ్ముంటే కాల్చండి అంటు ...తన ఛాతీ చూపుతూ "దేశం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం" అయిన మహా మనిషి అని కొనియాడారు. దేశ భక్తుడిగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా ఆయన చేసిన ప్రజాసేవ ప్రశంసనీయం. ముఖ్యంగా 1953లో ఆంధ్ర రాష్ట్రపు తొలి ముఖ్యమంత్రిగా ప్రజాస్వామ్య పరిపాలనకు బలమైన పునాదులు వేసి, విద్య, అభివృద్ధి రంగాల్లో విశిష్టమైన సేవలందించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఏడు కొండల రెడ్డి, ఎస్బి సీఐలు అలహరి శ్రీనివాస్, రాంబాబు, ఆర్. ఐలు సురేష్, శ్రీహరి రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిరక్షణకే ఏస్.సి, ఎస్.టి ఎట్రాసిటీ చట్టం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్టిన్ పేటలో జ్యోతి పౌండేషన్ హాల్లో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయ్ కుమార్ రెడ్డి సూచనలమేరకు ఎస్. సి.,ఎస్. టి. పరిరక్షణ చట్టంపై ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్. సి లు, ఎస్. టి లకు వున్న ప్రత్యేక హక్కులు, వీరికి అన్యాయం జరిగితే ప్రత్యేక న్యాయస్థానం ఉన్న అంశాన్ని కూడా తెలియపరిచారు. వీరికి ఉన్న ఉచిత న్యాయ సహాయం గురించి ప్యానల్ న్యాయవాది బి. ఎల్. కోటేశ్వరరావు తెలియజేశారు. చాలా వరకు ఈ ప్రత్యేక చట్టం వచ్చిన తర్వాత వీరికి గతంలో ఉన్న వేధింపులు దాదాపు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని, జ్యోతి పౌండేషన్ అధ్యక్షురాలు వలేటి కుమారి పాల్గొన్నారు.



# ముగ్గురు బాల కార్మికుల్ని చిల్డ్రన్స్ హోమ్‌కు అప్పగింత

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

హౌరా నుండి సికింద్రాబాద్ ప్రయాణిస్తున్న ముగ్గురు బాల కార్మికుల్ని శనివారం పిడుగురాళ్లరైల్వే పోలీసులు రైల్వే స్టేషన్ లో గుర్తించారు. వీరిని కొండమోడు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిల్డ్రన్ హోమ్ నందు అప్పగించిన రైల్వే పోలీసులు. బీహార్ రాష్ట్రానికి చెందిన బగల్పూర్ జిల్లా ఏక్ ధర గ్రామానికి చెందిన ముగ్గురు బాల కార్మికులు హౌరా సికింద్రాబాద్ రైలులో గమనించి పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు నీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గుర్తించటం జరిగింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు వారిని హాజరు పరిచి వారి యొక్క ఉత్తర్వులు మేరకు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న చిల్డ్రన్ హోమ్ కు అప్పగించారు. వారి తల్లిదండ్రులు వచ్చేవరకు వసతి కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులుమేరకు వసతి కల్పించడం జరిగిందని, తల్లిదండ్రులు ఆ విద్యార్థుల యొక్క ఆధారాలు తల్లిదండ్రులు ఆధారాలు తీసుకొని వచ్చిన యెడల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిల్డ్రన్ హోమ్ చైర్మన్ గరికిపాటి శంకర్రావు తెలిపారు. బాల కార్మికులను గుర్తించి దీనమ్మ చిల్డ్రన్ హోమ్ నందు ఈ అప్పగించిన కార్యక్రమంలో పిడుగురాళ్లరైల్వే ఎస్సై హుస్సేన్, ఏఎస్ఐ సంతరాజు, నీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి రవికుమార్, చైల్డ్ ప్రొడక్షన్ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



# ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**తెనాలి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా అందక డెల్టా రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో పంటకు యూరియా అవసరమన్నారు. సకాలంలో రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పంట నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవడంలోనే ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు. ఒకవైపు పంటకు పెట్టుబడి భారం పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి ప్రభుత్వం యూరియా సకాలంలో అందించకపోవడం విచారకరమన్నారు. గతంలో మార్క్ఫెడ్, పీఏసీఎస్ ల ద్వారా ప్రభుత్వం యూరియా అందించిందన్నారు. ప్రభుత్వ తీరు కారణంగా బహిరంగ మార్కెట్లో యూరిక బస్తాకు రూ. 150 నుండి రూ. 200 వరకు అదనపు రుసుం చెల్లించాల్సి వస్తున్నదన్నారు. పేరుకే డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా, డిఏపి సకాలంలో అందించాలని రేట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు. సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్ రావు, టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారక శ్రీనివాస్, తెనాలి మండల ప్రెసిడెంట్ మల్లవరపు ప్రసాద్, స్టీవెన్ బాబు,అనిల్, శంకర్రావు కోటేశ్వరరావు భీమ రమేష్, చందు అయ్యప్ప, నాగూరు, కార్తీక్, వీరస్వామి, శ్రీను మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# నేడు తక్కెళ్ళపాడులోఎన్టీఆర్ శ్రీకృష్ణ అవతారం విగ్రహం ఆవిష్కరణ

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామం మర్రి చెట్టు దగ్గర ఆదివారం ఉదయం 9.00 గంటలకు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అతిరథ మహారదులుచే తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన తెలుగు జాతి ముద్దుబిడ్డ,, పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శ్రీకృష్ణ అవతారం విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరుగునని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీర్తిశేషులు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు శ్రీకృష్ణ అవతార విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఆదివారం ఉదయం 9 గంటలకు తక్కెళ్ళపాడు అడ్డరోడ్డు నుండి భారీ ర్యాలీ ఉంటుందని ఉదయం 10 గంటలకు తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వగలపూడి అనిత రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాజీమంత్రి సీనియర్ టిడిపి నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పివి రాఘవ శర్మ



కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షరీఫ్ తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మొహమ్మద్ నశీర్ మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల శ్రీరామ్ గుంటూరు నగర మేయర్ కోవెలమూడి నరేంద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు విలేకరుల సమావేశంలో నందిపాటి బసవయ్య జాలాది బ్రహ్మయ్య నందిపాటి ప్రసాద్ మోపర్తి సంజీవ్ కుమార్ కూచిపూడి రాజేష్ మాచవరపు మల్లికార్జున్ రావు నందిపాటి రామయ్య ఆలపాటి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక మండపాల ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి

**– రెండవ పట్టణ సీఐ హైమరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాట్లు మరియు నిమజ్జనం సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండప అనుమతులు పొందడానికి ప్రభుత్వం అందించిన దరఖాస్తు చేయాలి. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల అనుమతులు ఒకే చోట లభిస్తాయి. అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి నిమజ్జనం కోసం పద్ధతిలో అనుమతులు ఇస్తారు. రోడ్లను బ్లాక్ చేసి మండపాలు ఏర్పాటు చేయరాదు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనడం పూర్తిగా నిషేధం. రాజకీయ పార్టీ జెండాలు, పాటలు వాడరాదు పటాసులు పేల్చరాదు. మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు అన్ని దిశల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి ప్రతి నిమజ్జన స్థలంలో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. క్రేన్‌లు, లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచబడతాయి. రాత్రివేళల్లో నిమజ్జనం జరగకుండా చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు శాంతియుతంగా వరుస క్రమంలో నిమజ్జనం చేయాలి పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా



ప్లాస్టిక్ పదార్థాలను నీటిలో వేయరాదు. పర్యావరణహిత విగ్రహాలను ఉపయోగించాలి. పండుగను రాజకీయరహితంగా శాంతి – సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.మన పండుగ – మన భద్రత" అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ సహకరించాలని రెండవ పట్టణ సీఐ హైమారావు కోరారు.

# ఎర్రజెండా పేద ప్రజలకు అండ

**– పిడుగురాళ్ల శాఖ సిపిఐ కార్యదర్శి అక్కినపల్లి**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
ఎర్ర జెండా పేద ప్రజలకు అండ అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) పిడుగురాళ్ల మండలం శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య అన్నారు. శనివారం ఒంగోలులో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు కు పిడుగురాళ్ల పట్టణం నుంచి సిపిఐ, ఏఐఎస్ఎఫ్ పలువురు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల సిపిఐ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్యతో పాటు పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట శ్రీను, కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిబార్ లో క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ ఆన్లైన్ బూట్ క్యాంప్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆన్లైన్‌లో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్–2025 లో సిబార్ దంత వైద్య కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మరియు అద్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆన్ లైన్ బూట్ క్యాంపులో కళాశాలకు చెందిన 3 జట్లలో 18 మంది విద్యార్థినీ, విద్యార్థులు మరియు ముగ్గురు అధ్యాపకులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ డాఎం బి. వి. రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలుగుతుందని ఆయన వివరించారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు,ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం. సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచి ఆంధ్రకేసరి గా ఆంధ్ర సింహం పేరు పొందారన్నారు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దిన పత్రికను ప్రారంభించి కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ భాషలలో మంచి ఆదరణ పొందేలా కృషి చేసారు రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విశేష కృషి చేశారన్నారు ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబం నుండి వచ్చి ముఖ్యమంత్రి అయిన వ్యక్తిగా,తన ధైర్యం, పట్టుదల ద్వారా ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జె వి సంతోష్ ఏ. ఆర్ అదనపు ఎస్పి వి సత్తి రాజు ఏఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్ బి–1 సిఐ బి. సురేష్ బాబు వెల్ఫేర్ ఆర్ఐ ఎల్ గోపీనాథ్ ఆర్ ఐ ఎస్. కృష్ణ అడ్మిన్ ఎమ్ రాజా ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ**







**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారత విజయోత్సవ సభకు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. స్త్రీ శక్తి విజయోత్సవ సభకు నియోజకవర్గ నలుమూలల నుండి భారీగా మహిళలు తరలి వచ్చారు. మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, మహిళా సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మహిళా లోకం ధన్యవాదాలు తెలుపుకున్నారు. కన్నా లక్ష్మి నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డలను అక్కా చెల్లమ్మలను సామాజికంగా ఆర్థికంగా పైకి తీసుకువచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. మహిళా సాధికారత మహిళ స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని తెలిపారు. మహిళలు ఐదు రకాల బస్సుల్లో ఫ్రీ జర్నీ చేసే వెసులు బాటు కల్పించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. రోజు పనిచేసే మహిళలకు విద్యార్థినులకు చిన్నపాటి మహిళ ఉద్యోగస్తులకు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణ ఖర్చులు భారం తగ్గుతుందన్నారు.
మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. తల్లికి వందనం, దీపం–2, స్త్రీ శక్తి పథకాల ద్వారా మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకం తల్లికి వందనం... పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలని ఆలోచనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకి అండగా నిలిచారు...దీపం పథకం ద్వారా మహిళలు వంటింటి కష్టాలను దూరం చేసింది కూటమి ప్రభుత్వమే నని చెప్పారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పిజి సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గుతుంది...ఆడబిడ్డ నిధి పి ఫోర్ కు అనుసంధానం చేసి, ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సొంతగా వ్యాపారాలు స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు భరోసాగా నిలిచారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు ఒకటో తేదీన వేతనాలు అందజేస్తున్నాం...గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు మహిళలకు రుణాలు అందిస్తున్నాం.. ఉన్నతి 11 ద్వారా ఎస్సీ, ఎస్టీలకు మంజూరు చేసే రుణ పరిమితిని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాం.. రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రెండున్నర లక్షల మహిళలని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.



# శ్రీ శనైశ్చరస్వామికి శని అమావాస్య పూజలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలోని నవగ్రహ మండపంలో శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీ శనైశ్చరస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే నవగ్రహ మండపంలోని శ్రీ శనైశ్చరస్వామి వారికి భక్తులు తైలాభిషేకాలు, అర్చనలు నిర్వహించి, పురోహితులతో జపాలు చేయించి, బ్రాహ్మణులకు నువ్వులు దానాలు అందజేశారు. దీంతో నవగ్రహ మండపం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఆలయంలో మల్లేశ్వరునికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థానం పాలక మండలి, కార్యనిర్వాహణాధికారి పర్యవేక్షించారు.


# ఎమ్మెల్యే జూలకంటి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభారాణిల వివాహ వార్షికోత్సవ వేడుకలు వెల్దుర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కూటమి నాయకులు ఎమ్మెల్యే జూలకంటి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కూటమి నాయకులు, మాచర్ల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**
స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవంను విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సెమినార్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వరరావు అంతరిక్ష పరిశోధనపై సెమినార్ నిర్వహించారు మరియు సమగ్రంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఇస్రో విజయాలు దేశ ప్రతిష్టను పెంచుతున్నాయి. విద్యార్థులు అంతరిక్ష సాంకేతికతపై అవగాహన పెంపొందించుకొని కొత్త ఆవిష్కరణలకు సిద్ధం కావాలి అని అన్నారు. చైర్మన్ ఎస్.కె. మీరావలి మాట్లాడుతూ జాతీయ అంతరిక్ష దినోత్సవం శాస్త్రజ్ఞుల కృషిని గుర్తు చేస్తుంది. విద్యార్థులు విజ్ఞానపరమైన దృక్పథాన్ని పెంపొందించుకోవాలి అని పేర్కొన్నారు మ్యానేజింగ్ డైరెక్టర్ డా. ఎస్.కె. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నది. ఈ ప్రయాణంలో యువత భాగస్వాములు కావాలి అని అన్నారు. సెక్రటరీ కారస్పాండెంట్ ఎస్.కె. కరీం మొహిద్దిన్ తన ప్రసంగంలో శాస్త్రం లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలి అని సూచించారు.
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె. నజీమా మాట్లాడుతూ జాతీయ అంతరిక్ష దినోత్సవం విద్యార్థులకు ప్రేరణనిచ్చే రోజు. కృషి, పట్టుదలతో ప్రతి ఒక్కరూ అంతరిక్ష పరిశోధనలో అవకాశాలు పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని అధ్యాపకులు, విద్యార్థులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.



# తెనాలిని జిల్లాగా ప్రకటించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :**
తెనాలిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెనాలిని జిల్లాగా ప్రకటించాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెనాలి అతి పురాతనమైన పట్టణామని జిల్లాగా ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. తెనాలి పక్కనే ఉన్న వేమూరు నియోజకవర్గ ప్రజలు బాపట్ల వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెనాలిని జిల్లాగా ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకుని ఉద్యమం చేపడతామన్నారు. గతంలోనూ తెనాలి ప్రాంతానికి అన్యాయం జరిగిందని ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా చొరవ చూడాలని కోరారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు దర్శి శివకోటేశ్వరరావు, నాయకులు రాజేష్, అబ్దుల్ ఆరిఫ్, రావుతో శివశంకరరావు, అబ్రహాం లింకన్, ఈపూరి నవీన్ చంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
విలేఖరులు కావలెను..
వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

## పథకాల అమల్లో ఉత్పన్నమవుతున్న
# సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకం , టూరిజం అభివృద్ధి అమలులో ఉత్పన్నమవుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించి లబ్దిదారులకు త్వరితగతిన లబ్దిచేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలో పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకాల అమలు , టూరిజం అభివృద్ధిపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకాల అమలు , పథకాల అమలులో ఉత్పన్నమవుతున్న సమస్యలకు సంబంధించి చేపట్టవలసిన పరిష్కారాలు మరియు జిల్లాలో టూరిజం అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. సమీక్షా సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా వారితో మాట్లాడుతూ పీ.ఎం.జె.వి.కె , సూర్య ఘర్ పథకాలకు భారత ప్రధాని మోదీ గారి ఆలోచన నుంచి పుట్టినవన్నారు. ఈ పథకాలు ఎలా అభివృద్ధి చేయాలి, అమలు చేయాలి, అడ్డంకులను ఎలా అధిగమించాలి అనే అంశాలపై ఈ రోజు సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. పీఎంజేవికే పథకం మైనారిటీలకు సంబంధించినది, దీనికి సంబంధించిన అంశంపై గతంలోనూ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేయని పనులను చేశామని చెప్పి సర్టిఫికెట్లు తీసుకొచ్చారన్నారు. తదుపరి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడిట్లో బయట పడ్డప్పుడు తీసుకున్న సొమ్మును వెనక్కి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలనుకుంటే 25% మైనారిటీలు ఉన్న ప్రాంతాల్లోనే సాధ్యమవుతుందని , గుంటూరు తూర్పు ప్రాంతంలో పలు ప్రాంతాలు ఈ పథకానికి సెలెక్ట్ అయ్యాయన్నారు. పథకంలో ఏడు ఎకరాల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు , జిజిహెచ్ విస్తరణ కోసం బొంగరాల బీడు హాస్పిటల్ ల్యాండ్ వినియోగం , ఆటో నగర్ కార్మికుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ , అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్ ప్రధాన ప్రాజెక్టులకు ప్రతిపాదించబడ్డాయన్నారు. మనకు అందుబాటులో ఉన్నటువంటి ఏడు ఎకరాల ప్రాంతంలో మైనార్టీ స్కూల్స్ ఏర్పాటుకు, బొంగరాల బీడు లోని సుమారు 6 ఎకరాలలో హాస్పిటల్ నిర్మాణంలో ఔట్ పేషెంట్ బ్లాక్ , ఓపి , డయాగ్నస్టిక్




వార్డులు నిర్మించాలని , ఆటోనగర్ లో ఒక ఎకరంలో ఆటో నగర్ కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు, అలాగే అంజుమన్ మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ పథకాలకు సంబంధించి డీపీఆర్ లు ఫేజ్ వైజ్ గా సిద్ధం చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే సూర్య ఘర్ పథకం క్రింద గుంటూరు పార్ల మెంటు పరిధిలో లక్ష 16 వేలమంది సూర్య ఘర్ పథకం క్రింద రిజిస్టర్ అయ్యారన్నారు. అయితే అందులో 3600 మందికి మాత్రమే ఇంప్లిమెంటేషన్ జరిగిందన్నారు. బ్యాంకు లోన్లు, పోర్టల్ లో ఉన్న ఇబ్బందులు, అధికారులు లబ్ధిదారుల మధ్య సమన్వయ లోపాలు తదితర అంశాల వల్ల కొంత ఆలస్యం జరుగుతున్నదన్నారు. సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరించి ఈ పథకాన్ని అందరికీ అందుబాటులో తీసుకెళ్లా ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాలో టూరిజం అభివృద్ధిపై చేపట్టవలసిన చర్యల గురించి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఎన్ టీ ఆర్ మానస సరోవరం , పేరేచర్ల వద్ద వున్న నందనవనం , ఉండవల్లి గుహలు , ఉప్పలపాడు విదేశీ పక్షుల కేంద్రం అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు మంజూరు కోరడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓఎన్ ఎస్ కే. ఖాజావలి , సిపిఓ శేషశ్రీ , జిల్లా టూరిజం శ్రీరమ్య , డిఎఫ్ ఓ హిమ శైలజ , ఎల్ డి ఏం మహిపాల్ రెడ్డి , విద్యుత్ , మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సత్వరమే ఎరువులు అందించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** డి ఏ పి, యూరియా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెనాలి నియోజకవర్గంలో ఎరువులు అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రక్కనే వున్న దుగ్గిరాల వేమూరు జి డి సి ఎం ఎస్ ద్వారా మార్కెట్ యార్డులో దొరుకుతుందని తెనాలి మార్కెట్ యార్డులో ఎందుకు దొరకటం లేదని రైతులు, కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు. కొన్నిచోట్ల 266.64 రూపాయలకు అందవలసిన యూరియాను రూ 400 నుండి రూ. 450 కొనుగోలు చేసి తీసుకురావాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మంత్రి మనోహర్ జోక్యం చేసుకొని తెనాలి, కొల్లిపర మండలాలలో డీఏపీ, యూరియా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని శివసాంబిరెడి విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బోరుగడ్డ రాజేష్ కుమార్ నియామకం

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**
అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బోరుగడ్డ రాజేష్ కుమార్ శనివారం నియమితుల య్యారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని అభివృద్ధి చేస్తానని, ప్రజలందరికి అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యల పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణతో పాటు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం స్థానిక మారీస్ పేట లోని నల్లమోతుచెంచు రామనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరిసరాల పరిశుభ్రత, దోమల వల్ల వచ్చే వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, కలుషితం నీటి వల్ల, దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ కాలేదా నసీం మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అలవర్చుకోవాలన్నారు. ఇతరులకు దీనిపై అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. మున్సిపల్ ప్రజా ఆరోగ్యశాఖ అధికారి మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, సూచించారు. చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. పట్టణ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయని వాటిని అరికట్టుటకు విద్యార్థులు, ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరిముల్లా, హెల్త్ విజిటర్ కంపా సరోజిని, దాసరి విజయకుమారి, ఏఎన్ఎం తిరుపతమ్మ, మలేరియా సూపర్వైజర్ దాసరి శివ నాగమల్లేశ్వరరావు, శానిటరీఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, మైలాఅప్పారావు, మలేరియాహెల్త్ అసిస్టెంట్స్ సయ్యద్ కరిముల్లా షేక్ నవీద్ సంకాశరత్ బాబు, శానిటరీ సెక్రటరీ లు ఆశా కార్యకర్తలు, మున్సిపల్ నగర దీపికలు,ఆర్పీలు, తదితరులు పాల్గొని ర్యాలీని నిర్వహించారు.